
అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 29 సెప్టెంబర్ 2023 పేజీలు : 04


# పంపిణీ పట్టాలెన్ని... దాచిన స్థలాలెన్ని





**- మిగిలిన స్థలాలు లబ్ధిదారులకు అందని వైనం**
**- ఎలాంటి ఆధారాలు లేకుండా రెవెన్యూ అధికారులు అక్రమార్కులకు కట్టబెట్టిన వైనం**
**- కంబదూరు జగనన్న కాలనీలో ప్రభుత్వ భవనాల నిర్మాణానికి కేటాయించిన స్థలం స్వాహా**

**కంబదూరు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమంలో భాగంగా గూడు లేని నిరుపేదలకు ఇంటి పట్టాలను పంపిణీ చేసేందుకు ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అయితే కొంత మంది అధికారుల వల్ల ఈ పథకం కాస్త పక్కదారి పడుతోంది. కంబదూరు మండల కేంద్రంలోని కస్తూరి బా గాంధీ పాఠశాల సమీపంలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీకి సంబంధించిన లే అవుట్‌లలో 243-ఎ1, సర్వే నెంబర్‌లో 222 ప్లాట్లు, 245 2ఎ, 108 ప్లాట్లను ఏర్పాటు చేసి లబ్దిదారులకు మొత్తం 253 ప్లాట్లను పంపిణీ చేశారు. స్కెచ్‌లో ప్రకారం 330 ఇంటి స్థలాలను పొందుపరిచారు. అయితే ఇదే విషయానికి సంబంధించి రెవెన్యూ అధికారులకు ఫోన్‌లో వివరణ అడగగా 253 మాత్రమే పంపిణీ చేశామని తెలిపారు. మిగిలిన 77 కు పైగా ప్లాట్లను రెవెన్యూ అధికారులు గోప్యంగా దాచిపెట్టి అక్రమార్కులకు కట్టబెట్టారని పెద్దఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంటి పట్టాలు అందిన లబ్దిదారులు ఒకవైపు సంతృప్తి వ్యక్తం చేస్తుంటే మరోవైపు ఇంటి పట్టాలు అందని వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కంబదూరు జగనన్న కాలనీలో ప్రభుత్వ భవనాలకు కేటాయించిన స్థలాలను కొందరు వ్యక్తులు అడ్డగోలుగా దోచుకొని స్వాహా చేస్తున్నారని అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. కంబదూరులో లబ్దిదారులు ఇంకా మిగిలి ఉన్నప్పటికీ గోప్యంగా ఉంచిన ఇంటి స్థలాలను రెవెన్యూ అధికారులు ఎందుకు పంపిణీ చేయలేదు అనే అంశంపై పలు అనుమానాలకు తావిస్తోంది. పలు మార్లు ప్రజా సంఘాలు, కొందరు ప్రజలు జగనన్న లే అవుట్‌లలో జరుగుతున్న అక్రమాలను రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. గూడులేని నిరుపేలు ఇంటి స్థలాలు ఇవ్వమని రెవెన్యూ అధికారులను అడగగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోమని చెప్పే రెవెన్యూ అధికారులు ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా 77 ప్లాట్లను ప్రైవేటు వ్యక్తులకు ఎలా అప్పగిస్తారని పలువురు విమర్శిస్తున్నారు. కలెక్టర్ రాకతో సమస్య పరిష్కారం అయ్యేనా అని ఇంటి పట్టాలు అందని వారు




వాపోతున్నారు. ఈ తతంగమంతా రెవెన్యూ అధికారుల కనుసన్నల్లో జరిగిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు జగనన్న కాలనీలో అక్రమాలకు గురైన ఇంటి స్థలాలను గుర్తించి



వాటికి అడ్డుకట్ట వేసి ఇల్లు లేని నిరుపేవలకు పంపిణీ చేయాలని పలువురు ప్రజలు కోరుచున్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడిన రెవెన్యూ అధికారులపై తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

**జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించేందుకు**

# పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలి

**- వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**

**అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించేందుకు పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. గురువారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని డిఎంహెచ్ఒ, ఆర్డీఒలు, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్‌లు, ఎంపిడిఒలు, మెడికల్ ఆఫీసర్లు, ప్రో గ్రాం ఆఫీసర్లతో వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు అన్ని విధాల సిద్ధం కావాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమానికి సంబంధించిన ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఆరోగ్య సురక్ష శిబిరాల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లను గ్రామీణ ప్రాంతాల్లో తహశీల్దార్‌లు, ఎంపిడిఒలు పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమీషన్లు చేపట్టాలన్నారు. శిబిరాల నిర్వహణపై స్థానిక ప్రజాప్రతినిధులకు ముందుగా సమాచారం అందించాలని, వారు అందులో పాల్గొనేలా చూడాలన్నారు. ఏఎన్ఎం హౌస్‌హోల్డ్ సర్వే, వాలంటీర్ హౌస్‌హోల్డ్ సర్వేను క్యాంపును ప్రారంభించానికి ముందు వంద శాతం పూర్తి చేయాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహణ కోసం ఐదు విభాగాలను ఏర్పాటు చేసుకోవాలని, హెల్ప్‌డెస్క్, రిజిస్ట్రేషన్ కౌంటర్, డాక్టర్స్, అలాట్మెంట్ కౌంటర్, రెఫరల్ కౌంటర్ ఏర్పాటు చేయాలన్నారు. శిబిరాల్లో నలుగురు డాక్టర్లు పాల్గొనడం జరుగుతుందని అందులో ఇద్దరూ స్పెషలిస్టు డాక్టర్లు వుంటారని, ఈ విషయం క్యాంపెయిన్‌లో తెలియచేసి శిబిరాలకు వచ్చి డాక్టర్ల సేవలు వినియోగించుకునేలా చూడాలన్నారు. వివిధ కౌంటర్లు మరియు పరీక్షా గదికి ప్రజలకు మార్గనిర్దేశం చేయడానికి సరైన సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. క్యాంపులకు వచ్చే వారిని, మహిళా రోగులను పరిశీలించడానికి సౌకర్యాలతో కూడిన ప్రైవేటు పరీక్ష గదిని తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. క్యాంపుల్లో ఎంపిహెచ్ఎ, ఆశా, ఇతర సచివాలయం సిబ్బంది, మహిళా పోలీసు తప్పనిసరిగా వుండేలా చూడాలన్నారు. శిబిరాల నిర్వహణ కోసం ఎంపిడిఒలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ నెల 30వతేదీన


వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ఎం.గౌతమి

జిల్లాలోని 34 గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహించేందుకు ఏర్పాటు చేయడం పూర్తి చేయాలన్నారు. ఇందుకోసం ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో ఆరోగ్యశ్రీ సేవల కోసం ప్రత్యేకంగా కౌంటర్ ఏర్పాటు చేసి సేవలు అందించేలా చూడాలన్నారు. ఆరోగ్యశ్రీ సేవల గురించి పూర్తి సమాచారం అందించడం, ఆరోగ్యశ్రీ య్యాప్ ఫోన్‌లో డౌన్‌లోడ్ అయిందా లేదా పరిశీలించడం, యుహెచ్ఐడి కార్డుతో లాగిన్ చేయించడం, ఆరోగ్యశ్రీ కొత్తకార్డు లేదా వున్న కార్డులో ఏవైనా లోపాలు వుంటే సరిదిద్దడం చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబిదేవి, జిల్లా ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్‌పార్టీలో గ్రూపులకు తావులేదు

**-కార్యకర్తలు, నాయకులే పార్టీకి పట్టుకొమ్మలు -అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళదాం -ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి**


పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

**పుట్టపర్తి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**

వైఎస్ఆర్ అంటేనే దివంగత మహానేత... పెద్దాయన...రాజశేఖర్ రెడ్డి అని, ఆయన పేరుతో పెట్టిన పార్టీలో గ్రూపులు, వర్గాలకు తావు లేదని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గురువారం పార్టీ నాయకులు, కార్యకర్తలు కొందరు గ్రైపు రాజకీయాలు చేస్తున్నారంటూ ఎమ్మెల్యేతో ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి స్పందిస్తూ... దివంగత మహానేత రాజశేఖర్ రెడ్డి పేరుతో ఆయన తనయుడు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ పార్టీని స్థాపించారని, 2014 సంవత్సరానికి అన్ని గ్రూపులు పటాపంచలు అయ్యాయని, అందుకే 2019లో పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు 32 వేల భారీ మెజారిటీ అందించారన్నారు. 2014లో హిందూపురం పార్లమెంట్‌వైసిపి అభ్యర్థిగా తాను ఓటమి చెందినా... మొక్కవోని దీక్షతో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ దుద్దుకుంట ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు అందించానన్నారు. పుట్టపర్తి నియోజకవర్గ బాధ్యత తనకు అప్పగించినప్పటి నుండి కోట్లాది రూపాయలతో తన ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రామలు చేశారనని, తీవ్ర వర్షాభావంతో నియోజకవర్గంలోని ఆరు మండలాల ప్రజలు తాగునీటి సమస్యతో తల్లడిల్లుతున్న తరుణంలో దుద్దుకుంట ఫౌండేషన్ ద్వారా నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేసి ప్రతి గ్రామానికి త్రాగునీరు అందించడంజరిగిందన్నారు. వందలాది ఉచిత మెడికల్ క్యాంపులు, ఉచిత ఐ క్యాంపులు నిర్వహించి మందులు, కంటి అద్దాలు ఉచితంగా అందించడం జరిగిందన్నారు. 2014 నుండి నియోజకవర్గంలో పర్యటించని ఊరు లేదని, తొక్కని గడపలేదని, అడిగిన వారికి సాయమందించని సందర్భం లేదన్నారు. భగవాన్ సత్యసాయి బాబా సంకల్పం శ్రీసత్యసాయి జిల్లా ఏర్పాటులో తన వంతుగా కృషి చేశానని, పుట్టపర్తి నియోజకవర్గం మీదుగా గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, కనెక్టివిటి జాతీయ రహదారులు వచ్చేందుకు తాను చేసిన కృషిని గర్వంగా చెప్పగలుగుతానన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని 193 చెరువుల పూర్వాపరాలు సేకరించి నీటితో వాటిని నింపాలని పరితపించానని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వద్ద వాటి స్థితిగతులు వివరించి అన్ని చెరువులకు హంద్రీనివా ద్వారా కృష్ణాజలాలు అందించేందుకు డిపిఆర్‌ను రూపొందించి రూ.860 కోట్ల నిధులు కేటాయిస్తూ ముఖ్యమంత్రి పాలనా అనుమతులు పొందడం జరిగిందన్నారు. పుట్టపర్తిలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలని, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులకు సూచించారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని కర్ణాటక నాగేపల్లి, కోవెలగుట్టపల్లి, రాయలవారిపల్లి, ఎనుములపల్లి, కమ్మవారిపల్లి గ్రామాలలో గురువారం ఆయన విస్తృతంగా పర్యటించి అభివృద్ధి, సంక్షేమం రెండు కల్లుగా భావించి పాలన అందిస్తున్న జగనన్నను, మీబిడ్డ శ్రీధర్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యకర్తలు, నాయకులే పార్టీకి పట్టుగొమ్మలన్నారు. గెలిచినా, ఓడినా నిత్యం ప్రజల్లో ఉండే వాడే నిజమైన రాజకీయ నాయకుడన్నారు. నాలుగేళ్ళలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన ప్రజా సంక్షేమ అభివృద్ధి పాలనను ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన బాధ్యత ప్రతి ప్రజా ప్రతినిధి, పార్టీ కార్యకర్తలు, నాయకులపై ఉందన్నారు. ఇంతకాలం పార్టీకోసం పని చేయడం ఒక ఎత్తు అయితే, ఇక నుండి పని చేయడం ప్రధానమన్నారు. ప్రతినిత్యం పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటానని, పార్టీ గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైఎస్.జగన్మోహన్ రెడ్డిని మరోకమారు ముఖ్యమంత్రిని చేసుకోవాలని, పుట్టపర్తిలో వైసిపి జెండా రెపరెపలాడాలని, అందుకు ప్రతి ఒక్కరూ అంకురిత దీక్షతో పని చేయాలని దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## నల్లమాడ వైసిపి కన్వీనర్‌గా సూర్యనారాయణ


ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డిని సన్మానిస్తున్న మండల పార్టీ శ్రేణులు

పుట్టపర్తి నియోజకవర్గం నల్లమాడ మండల వైసిపి కన్వీనర్‌గా కె.సూర్యనారాయణను నియమించడం జరిగింది. గురువారం నాడు పుట్టపర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మండల వైసిపి నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. వైసిపి పార్టీకి విధేయుడుగా అందరితో సఖ్యతగా మెలిగే వ్యక్తి సూర్యనారాయణను నల్లమాడ మండల కన్వీనర్‌గా నియమించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే స్థానిక మండదలంలో వైసిపి పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని సూర్యనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నల్లమాడ మండలం వైసిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# వేగవంతంగా రీసర్వే పనులు

**- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు**


వీడియో కాన్ఫరెన్స్ నందు మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**శ్రీసత్యసాయి జిల్లా, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:**


జిల్లాలో రీ సర్వే పనులను వేగవంతంగా చేస్తున్నట్లు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవహార్ రెడ్డికి వివరించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహార్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నందు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబుతో పాటు సంయుక్త కలెక్టర్ కార్తీక్, డిఆర్ఓ కొండయ్య, జిల్లా అధికారులు సిపిఓ విజయ్‌కుమార్, పిఆర్ ఎస్ఇ, హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి, డిపిఓ విజయ్‌కుమార్, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, డ్వామా పిడి తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ జవహార్ రెడ్డి కలెక్టర్లను ఉద్దేశించి వివిధ ప్రభుత్వ పథకాలు అమలు తీరు తెన్నులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష లో 7 పరీక్షలను చేయాలని, పిల్ల డాక్టర్లు, జనరల్ మెడిసిన్, గైనకాలజిస్ట్‌లను ఏర్పాటు చేస్తామని ఈ కార్యక్రమానికి కావాల్సిన మందులు 11 పెట్టెలలో పంపనున్నట్లు తెలియజేశారు. అలాగే రాష్ట్రంలో 5 లక్షల గృహాలకు విద్యుత్ సౌకర్యం, పెంయింటింగ్, ఇంకుడు గుంతలు, రోడ్డు మొదలగునవి 100% పూర్తి చేయాలని, చిరుధాన్యాల ఉత్పత్తి వినియోగం పెంచాలని, రోడ్‌సెఫ్టీ సమావేశాలు నిర్వహించి రోడ్డ భద్రత నియమాలు పాటించేలా అవగాహన కల్పించాలని, గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌లు, డిజిటల్ లైబ్రరీలు, వెంటనే పూర్తి చేయాలని, రాష్ట్రంలో ప్రధాన మంత్రి కిసాన్ పథకం ద్వారా లబ్ధిపొందే విధంగా ఈ కెవైసి చేయించి అని న చర్యలు తీసుకోవాలని, కౌలు రైతులకు సిసి ఆర్ కార్డులు ఇప్పించి వారికి రుణసదుపాయం కల్పించాలని, జగనన్న పాల వెల్లువ క్రింద పాడి రైతులకు స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక రుణాలు డిసిసిబి ద్వారా ఇప్పించాలని కలెక్టర్లకు సూచించారు. ఒక ప్రశ్నలకు సమాధానంగా జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు సమాధానమిస్తూ రీ సర్వే వేగవంతం చేస్తున్నామని, ఇప్పటికే రీ సర్వే పూర_యిన గ్రామాలకు సంబంధించి రిజిస్ట్రేషన్ అన్ని కూడా గ్రామ సచివాలయంలోనే కల్పిస్తున్నట్లు తెలిపారు. జాతీయ రహదారి విస్తరణ వలన భూమి రాశి ప్రత్యేక పోర్టల్ ద్వారా రైతులకు నష్టపరిహారం అందజేయడం జరుగుతుందన్నారు.

### నేడు వైఎస్ఆర్ వాహన మిత్ర కార్యక్రమం

రాష్ట్ర ప్రభుత్వం వరుసగా ఐదవ యేడాది లాంఛనంగా ప్రారంభించి అర్హులైన లబ్ధిదారుల ఖాతాల్లో సెప్టెంబర్ 29 ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించడంతో పాటు, జిల్లా కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. సొంత వాహనం కలిగిన ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ, క్యాబ్ డ్రైవర్లకు ఇన్సూరెన్స్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్, మరమ్మత్తులు, ఇతర అవసరాల కోసం ప్రభుత్వ వాహనమిత్ర పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలియజేశారు. ప్రతి యేటా లబ్ధిదారులకు రూ.10 వేల ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందజేస్తుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అర్హులైన వారందరికీ ఈ పథకం వర్తించేలా చర్యలు చేపట్టామన్నారు. 2023-24 సంవత్సరానికి గాను 5,666 మంది అర్హులకు రూ.5.66 కోట్ల లబ్ధి చేకూరనున్నట్లు కలెక్టర్ తెలియజేశారు.

# చంద్రబాబు అరెస్టుపై బిసి లోకమంతా ఆగ్రహం

**- కచ్చితంగా బిసిలే జగన్‌ను ఇంటికి పంపుతారు - వాల్మీకుల ఎస్టీ రిజర్వేషన్ కోసం అసెంబ్లీలో ఆమోదం తెలిపిన వ్యక్తి చంద్రబాబు**
**- ప్రజలకు మేలు చేసిన వ్యక్తిని ఇంతలా ఇబ్బంది పెడుతున్నారు - బాబుతోనే నేను కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత**




నిరసనలు తెలియజేస్తున్న టిడిపి నేతలు

**చెన్నేకొత్తపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

చంద్రబాబునాయుడు అరెస్టుపై అందరికంటే ఎక్కువగా బిసిలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. తెలుగుదేశం పార్టీ అంటే బిసిలని, బిసిలు అంటే తెలుగుదేశం పార్టీ అని, ఈ సంద ర్భంగా, వ్యాఖ్యానించారు. చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా చెన్నేకొత్తపల్లి మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లిలో గురువారం, జరుగుతున్నరిలే దీక్షల్లో వాల్మీకులు పాల్గొన్నారు. ప్రభుత్వ తీరుపై వాల్మీకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత పాల్గొని వాల్మీకులకు కృతజ్ఞతలు త ఎలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చంద్రబాబు ఎలాంటి తప్పు చేయకపోయినా ఆయనను జైల్లో వేశారన్నారు. అక్కడ కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆరోపించారు. గతంలో ఎప్పుడూ ఇంటి నుంచి అడుగు బయట పెట్టని భువనేశ్వరిని కూడా రోడ్డెక్కెలా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు కుటుంబం చేస్తున్న వ్యాపారాలు చూస్తే ఆయనకు 300 కోట్ల రూపాయల అవినీతి ఎందుకు చేస్తారని ప్రశ్నించారు. చంద్రబాబు అరెస్టుపై కొందరు మంత్రులు ఎమ్మెల్యేలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, వారు కూడా అరెస్టు అయి జైలుకు వెళితే ఇళ్లలో వారి పరిస్థితి ఏంటో ఒకసారి ఆలోచించుకోవాలన్నారు. కచ్చితంగా ఈ జిల్లాలో వాల్మీకులంతా వైసీపీ నాయకులకు రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉరి తాళ్ళతో తెదేపా నాయకుల వినూత్న నిరసన

**- ప్రభుత్వం తీరు మారకుంటే ఉద్యమాలు మరింత ఉధృతం - మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి**


ఉరితాళ్ళతో నిరసన తెలుపుతున్న మాజీ మంత్రి పల్లె, తెదేపా నాయకులు

**పుట్టపర్తిటౌన్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**

తెదేపా జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరశిస్తూ ఉరితాళ్ళతో తెదేపా నాయకులు వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. గురువారం టిడిపి కార్యాలయం ముందు చేపట్టిన రిలేనిరాహార దీక్షలు 17వ రోజుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, వైసిపి ప్రభుత్వం కుట్రపూరితంగా చంద్రబాబును అక్రమ అరెస్ట్ చేశారని, ఇలాంటి నీతిమాలిన చర్యలు వైకాపా ప్రభుత్వం మానుకోవాలన్నారు. లేదంటే ప్రజా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వచ్చే ఎన్నికలలో వైసిపి పార్టీ బంగాళా ఖాతంలో కలసిపోవడం ఖాయమని,జగన్మోహన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకొని ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారన్నారు. కుట్రపూరిత చర్యలతో తమ అధినేతను ఎంతో కాలం బంధించి ఉంచలేరని, చంద్రబాబు పర్యటనలకు, లోకేష్ పాదయాత్రలకు వస్తున్న జనాదరణ చూసి ఓర్వలేక జగన్ ఇలాంటి తప్పుడు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని, రాష్ట్రంలోనే కాక ప్రపంచ దేశాలలో సైతం అభిమానులను సంపాదించుకున్న ఏకైక నాయకులు చంద్రబాబు అన్నారు. చంద్రునికైనా మచ్చ ఉందేమో కాని, మాచంద్రబాబుకు ఎలాంటి మచ్చ అంటదని, కడిగిన ముత్యంలా చంద్రబాబు తిరిగి బయటకు వచ్చే రోజు దగ్గర్లోనే ఉందన్నారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు చంద్రబాబు అరెస్ట్‌ను ఖండిస్తున్నాయని, ఇలాంటి నీతిమాలిన చర్యలను ఇప్పటికైనా మానుకోక పోతే జగన్మోహన్ రెడ్డిని ఆ దేవుడు కూడా క్షమించడన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా పార్టీ పరిశీలకులు బచ్చల పుల్లయ్య, నాయకులు రత్నప్ప చౌదరి, సామకోటి ఆదినారాయణ, జయప్రకాష్, బొమ్మయ్య, శ్రీరామ్ రెడ్డి, మహమ్మద్ రఫి, తెలుగుయువత నాయకులు బుక్కపట్నం మాజీ సర్పంచ్ యశోదమ్మ, లావణ్య, మాధవి, ఆరు మండలాల నుండి వచ్చిన తెదేపా నాయకులు పెద్దఎత్తున నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

04ATP28_04ATP28.qxd 28-09-2023 PM 11:32 Page 1



## రిలే దీక్షలో టిడిపి సీనియర్ నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి

### - మూడవ రోజు కొనసాగిన రిలే దీక్షలు

అనంతపురం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో

తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు రిమాండ్‌పై నిరసనగా అనంతపురం తపోవనంలో గుంతకల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పిజెఆర్ ట్రస్టు చైర్మన్ పెరుమాళ్ల జీవానందరెడ్డి కార్యాలయంలో రిలే దీక్షలు చేపట్టారు. గురువారం రిలే దీక్షలు మూడవ రోజుకు చేరుకుంది. అనంతరం పెరుమాళ్ల జీవానందరెడ్డి మాట్లాడుతూ.. ఈ రోజు చూస్తున్నాం గత నాలుగున్నర సంవత్సరాల నుంచి ఆంధ్రప్రదేశ్‌కి పట్టిన జగన్ వైరస్ ఈ జగన్ సైకో వైరస్ అనేటువంటిది తీవ్ర స్థాయికి చేరిందన్నారు. అభివృద్ధి ప్రధాత అయినటువంటి మా అధినేత నారా చంద్రబాబునాయుడుని అన్యా యంగా అక్రమంగా అర్ధరాత్రి వేళ పోలీసులను సిఐడి అధికారులను పర్స నల్‌గా వాడుకొని అర్ధరాత్రి వేళలో ముట్టడి చేసి బాబుకి నిద్ర హారాలు లేకుండా భయభ్రాంతులకు గురి చేసి రాష్ట్రాన్ని అంతా సంక్షోభ స్థాయిలోకి తెచ్చే విధంగా అరెస్టు చేసి కస్టడీలో పెట్టి రెండు రోజులు కస్టడికి కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ ఇంకా ఐదు రోజులు కస్టడీ కావాలని హైడ్రామాని సృష్టిస్తున్న టువంటి జగన్‌మోహన్‌రెడ్డి సైకో వైరస్ అని ఈ సందర్భంగా తెలియజేస్తు న్నామన్నారు. నారా లోకేష్‌ని రింగ్ రోడ్డు స్కామ్ అంటారు. ఇక్కడ రింగు రోడ్డే లేదని తెలియజేస్తూనే రింగ్‌రోడ్డు స్కాములో లోకేష్‌బాబు ముద్దాయిగా చేరుస్తూ ప్రజల వద్ద రానివ్వకుండా అరెస్టు చేసే ప్రయత్నం జరుగుతుం దన్నారు. ఈ సైకో వైరస్ ఏం చేస్తుంది. ప్రతి పక్షం అనేటువం టిది లేకోకుండా స్వపక్షం రాజుల కాలమని భావిస్తూ గుర్రం వేసుకొని కత్తి పట్టుకు ని రావాల్సిన సైకో జగన్ ఓట్ల కోసం ఎందుకొస్తున్నావని జగన్ రెడ్డిని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. నీకుఓట్లు కావాలంటే ప్రజాస్వామ్యాన్ని గౌరవి ంచేటట్లు ఉంటే ఓట్లు అడగాలి ఈ విధంగా రాజారెడ్డి రాజ్యాంగాన్ని సృష్టిం చుకుని ప్రజారాజ్యం అంబేద్కర్ రాసిన రాజ్యాంగంని వాడుకొని ఈ రోజు గద్దెనెక్కి రాజారెడ్డి రాజ్యాంగాన్ని సృష్టించుకుని నీ సొంత కక్షలు తీర్చుకునేకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తాకట్టు పెట్టావన్నారు. ప్రత్యేక హోదా తెస్తామన్నారు. ప్రత్యేక హోదా ను మోడీ కాళ్ల దగ్గర పెట్టా వన్నారు. రాష్ట్రంలో చిన్న ఇ ల్లు కట్టుకోవడానికి కూడా ఇసు క దొరకలేని దుస్థితి. సొం త బ్రాండ్లు జె బ్రాండ్లు కల్తీ మధ్యా న్ని ఏర్పాటు చేసి అన్యాయంగా అందరికీ తాపీ ప్రజల ఆరోగ్యాలతో ఆడుకుంటున్నారన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని ఇంత వరకు గిట్టుబాటు ధర కల్పించలే దన్నా రు. ప్రభుత్వ ఆస్తులను ప్రజావేదికలను కూల్చే స్తున్నారన్నారు. బాబు పేద వారికి టిడ్కో గృహాలు ఏర్పాటు చేస్తే పేదవారికి చెందిన టిడ్కో గృహా లుకి వదిలేశార న్నారు. చంద్రబాబునాయుడు జగన్‌మోహన్‌రెడ్డి చేసుత్న్న అన్యా య అక్రమాలను బయటపెడుతున్నారు ప్రజలందరూ బాబుకి బ్రహ్మరథం పడుతుంటే ఇది చూసి ఓర్వలేక అన్యాయంగా అక్రమంగా జైలు పాలు చేస్తా రా అని ధ్వజమెత్తారు. నారా లోకేష్ పాదయా త్రకు వచ్చిన జన సంద్రాన్ని చూసి ఓర్వలేక ఆయన్ని కూడా అరెస్టు చేయా నలి చూస్తున్నారా అన్నారు. లేని కేసులు కుట్రలు అక్రమ అరెస్టులు చేస్తే సీఎం కార్యలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. తొందర్లోనే ఈ రాజారెడ్డి రాజ్యాంగాన్ని పక్కన పెట్టించి ప్రజాస్వామ్యం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఏదైతే ఉందో నిలబె ట్టుకుంటాం కాపాడుకుంటాం, మా అధినేత బాబుని బయటికి తీసు కొస్తాం, బాబుని ముఖ్యమంత్రి చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నాగిరెడ్డి, హనుమంతురెడ్డి, జైపాల్‌రెడ్డి, చంద్రహాసన్‌రెడ్డి, ఫణింద్ర భూపతి, రామ్ ప్రసాద్‌రెడ్డి, హరీష్‌రెడ్డి, సెంచు రమేష్ యాదవ్, నారాయణస్వామి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన కొనసాగిస్తున్న పెరుమాళ్ల జీవానందరెడ్డి

## మహ్మాద్ ప్రవక్త జీవితం అందరికీ ఆదర్శం

### - మాజీ ఎమ్మెల్యేలు కందికుంట, అత్తర్, ఎంఎస్.పార్థసారధి

కదిరి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

మహ్మాద్ ప్రవక్త జీవితం సర్వమానవాళికి ఆదర్శమని టిడిపి మాజీ ఎమ్మె ల్యేలు కందికుంట వెంకట ప్రసాద్, అత్తర్ ఛాంద్‌బాషా, బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారధిలు పేర్కొన్నారు. మహ్మాద్‌ప్రవక్త జన్మదినం సందర్భంగా మిలాద్ ఉన్ నబి పండుగను పురస్కరించుకుని గురువారం కదిరి మిలాద్ ఉన్ కమిటీ ఆధ్వర్యంలో జస్నే దులేసే ఏ మహ్మాదీ (శాంతి ర్యాలీ) నిర్వహించారు. ర్యాలీ నానా దర్గా నుంచి ఇగ్బాల్ రోడ్డు, రాయలసీమ సర్కిల్, కాలేజ్ సర్కిళ్ల మీదుగా అంబేద్కర్ సర్కిల్, ఇందిరా గాంధీ సర్కిల్ మీదుగా ముస్లిం సోదరులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భ ంగా ముస్లిం మత పెద్దలు, మాజీ ఎమ్మెల్యేలు మాట్లాడు తూ.. ప్రవక్త సమ స్థ మానవాళికి మార్గదర్శకంగా నిలిచారని, దైవప్రవక్త తెలిపిన సందేశాలను వ్యక్తిగత, సామాజిక రుగ్మతలను నిత్య జీవితంలో జరుగుతున్న పొరపాట్లను సరిదిద్దుకోవచ్చున్నారు. సుమవారు 1400 సంవత సర్రాలు పైబడిన పూర్వం మహ్మాద్ ప్రవక్త జీవితం ఏ విధంగా అనుసరనీ యంగా, శాంతిదాయకంగా ఉండేదో ప్రస్తుతం అదే విధంగా అధునాథన పీడిత మానవ ఆంతర్యానికి కూడా శాంతి సిమిక్త అని సాధించే అమృతీ జల్లులు కావాలన్నారు. సమాజ ంలో ప్రతి ఒక్కరూ నైతిక, దార్మిక జీవన ప్రమాణాలు పెంపొందిం చుకోవాలని హిత వు పలికారు. మానవునిలో ద్వేశాలు తొలగిపోవాలని, అన్ని మత గ్రంథాలు పేర్కొం టున్నా యన్నారు. అన్ని మతాల సా రాంశం ఒక్కటే.. దైవ చిం త న, భక్తి భావాలు పెంపొందిం చుకోవాలని సూచిస్తాయన్నా రు. ఈ కార్యక్రమంలో పుటాగుళ్ల దర్గా పీఠాధిపతి, సయ్యద్ ఉబేదుల్లా హుస్సేని, మౌలానా అబిబుల్లా, మిలాదున్ కమిటీ ఫౌండర్ మక్బుల్ అలీఖాన్, వైసీపీ నాయకులు పూల శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు బత్తల వెంకటరమణ, వైసీపీ మాజీ పట్టణ అద్యక్షులు బావుద్దీన్, వైసీపీ నాయకులు సాదతలీఖాన్, మక్బుల్‌బాషా, మున్సిపల్ కౌన్సిలర్లు, మత పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



శాంతి ర్యాలీలో పాల్గొన్న మైనార్టీలు, మాజీ ఎమ్మెల్యేలు

## బాబు అరెస్టుకు నిరసనగా శింగనమల చెరువులో జల దీక్ష

శింగనమల, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిర సనగా గురువారం మండల కేంద్రంలోని శ్రీరంగరా యులు చెరువులో టిడిపి అనం తపురం పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరస నాయు డు ఆదేశాల మేరకు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో చెరువులోకి దిగి జల దీక్ష కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా దండు శ్రీనివాసులు మాట్లా డుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటికీ గుర్తిండి పోయే విధం గా, నదుల అనుసంధానం, పోలవరం ప్రాజెక్టు అనేక అభివృద్ధి కార్యక్ర మాలు చేసిన ఏకైక నాయకుడు చంద్రబాబు అని పేర్కొ న్నారు. ఆయన అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ సీనియర్ నాయకులు సి.వెంకటేష్, బెస్త కృష్ణమూర్తి, బెస్త శంకర్, బెస్త షేక్షా, బెస్త లక్ష్మయ్య , బెస్త ఓబులేసు, బెస్త ప్రసాద్, బెస్త మల్లి, దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి ఆదినారాయణ, టిఎన్ఎస్ఎఫ్ బండి పరుశురామ్, వెంకటప్ప, బెస్త నారాయణస్వామి, అమర్‌నాథ్, సిపిఐ నాయ కులు, ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నప్ప యాదవ్, వెంకటరెడ్డి, రైతు సంఘం నియోజక వర్గ అద్యక్షులు మధుయాదవ్, చేనేత మధు, నర్సప్ప, భయన్న, రామసు బ్బారెడ్డి, మహ్మాద్‌గౌస్, శంకరయ్య, దండు ప్రకాష్, తిప్పన్న, శివరామకృష్ణ, శ్రీరాములు, తిరుపతినాయుడు, అట్టె శీన, కాయల సురేష్‌యాదవ్, రంగ స్వామి, ప్రసాద్‌నాయక్, ముంతా వెంకటేష్, ఎరిస్వామి, శంకర్ నారా యణ, దైవయత్నం, నాగేంద్ర, తరిమెల రమేష్‌రెడ్డి, పుల్లయ్య, సంజీవ రా యుడు, సోమప్ప, గోరక్క, మాధవయ్య, మహేష్, వాసు, ప్రకాష్, శ్రీరా ములు, అక్బర్, లక్ష్మినరసింహా, అంకన్న, ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



చెరువులో దిగి నిరసన తెలుపుతున్న టిడిపి, సిపిఐ నేతలు



బోట్లలో చంద్రబాబు ఫ్లెక్సీలతో నిరసన తెలుపుతున్న దృశ్యం

## ధర్మం తప్పని రామునికి అరణ్య వాసం.. అవినీతి చేయని చంద్రబాబుకు జైలు వాసం

### - బికె.పార్థసారధి - అర్ధనగ్న ప్రదర్శనతో నిసన

పెనుకొండ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

ధర్మం తప్పని రాముడికి అరణ్యవాసం అవినీతి చేయని చంద్ర బాబుకు జైలువాసం అని సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు బికె.పార్థ సారధి అన్నారు. నారా చంద్రబాబునాయుడు అక్ర మ అరెస్టుకు నిరసనగా చేపట్టిన నిరాహార దీక్షలో గురువారం అర్ధన గ్న ప్రదర్శనతో దీక్ష చేశారు. ఈ సందర్భంగా బికె మాట్లా డుతూ.. చంద్రబాబునాయుడు అరెస్టు చేసిన విధానం ఏ మాత్రం సమంజ సంగా లేదన్నారు. కక్ష పూరితంగా అన్యాయంగా దౌర్జన్యంగా అక్ర మ అరెస్టు చేశారని మండి పడ్డారు. ప్రజాస్వామ్యంతో ప్రజలు ప్రాథ మిక హక్కుల కోసం ప్రతిపక్ష నాయకుడిగా పోరాటం చేస్తున్నారని ప్రజలు చంద్రబాబుకు బ్రహ్మరథ: పడుతున్నారనే దేశంతో అక్రమ కేసులు బనాయిం చారన్నారు. చంద్రబాబు ప్రజల్లో ఉంటే వైసీపీ ప్రభుత్వానికి భవిష్యత్తు ఉం డదని కక్షగట్టి ఎలాగైనా జైల్లో పెట్టాలని ఆధారాలు లేని స్కిల్ డెవల ప్మె ంట్ స్కాం పేరుతో అక్రమ అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. తెలు గుదేశం పార్టీని లేకుండా చేయాలని దురుద్దేశ్యంతో ఇలాంటి కక్ష సాధింపు చర్యలు వైసీపీ ప్రభుత్వం చేయడంపై ప్రజలు జీర్ణిం చుకోలేక పోతున్నా రన్నారు. తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు నిజం నిప్పు లాంటిది న్యాయం ధర్మం ఎప్పుడు గెలుస్తుంది. కోర్టులో చంద్ర బాబు కడిగిన ము త్యంలా నిర్దోషిగా బయటకు రావడం తథ్యమని బికె. అన్నారు. ఈ కార్యక్రమంలో కురుబ కృష్ణమూర్తి, శ్రీనివాసులు, సిద్దలింగప్ప, ముని మడుగు వెంకటరాముడు, పోతిరెడ్డి, రామలింగ తదితరులు పాల్గొన్నారు.



అర్థనగ్న ప్రదర్శనతో తెలుగుదేశం పార్టీ నాయకులు



మాట్లాడుతున్న బికె

## మిలాద్ నబీ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కేతిరెడ్డి

ధర్మవరం రూరల్,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త: ప్రపంచ శాంతి కోసం మానవాళికి విలువైన సందేశాలు ఇచ్చిన మహోన్నత వ్యక్తి మహమ్మద్ ప్రవక్త అని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా గురు వారం దైవ ప్రవక్త మహమ్మద్ జయంతి వేడుకలు,మిలాద్ ఉన్ నభి పండుగ వేడుకలు ఎమ్మెల్యే కేతిరెడ్డి ముఖ్య అతిదిగా హాజరయ్యారు.ముస్లిం సోదరు లు,మైనార్టీ నాయకల మద్య అట్టహాసంగా పాల్గొన్నారు.అనంతరం ర్యాలీని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.దర్గా ప్రతి రను ప్రత్యేకమైన వాహనంలో ఏర్పాటు చేసిన వైనం అందరినీ ఆకట్టు కుం ది.ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం మైనారిటి నాయకుల ఆధ్వర్యంలో ఘ నంగా నిర్వహించుకున్నారు. ఖాద్రి దర్గా ఆవరణంలో వంద లాది మందికి అన్నదాన కార్య క్రమాన్ని కూడా నిర్వహించా రు.ఈ కార్యక్రమంలో మైనా రిటి నాయకులు జమీర్, కో-ఆప్షన్ సభ్యులు రహిం, ఇన యతుల్లా,ముస్లిం సోదరు లు, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే

## చంద్రబాబు అక్రమ అరెస్టు రిమాండ్‌పై కాగడాల ప్రదర్శన..

### - మా అధినేత బాబు విడుదలయ్యే వరకు మా పోరాటం ఆగదు - టీడీపీ సీనియర్‌నేత పిజెఆర్

అనంతపురం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో

.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు అక్రమ అరెస్టు రిమాండ్‌పై నిరసిస్తూ, గుంతకల్ నియోజకవర్గం తెలు గుదేశంపార్టీ సీనియర్ నాయకుడు పిజెఆర్ ట్రస్టు అధినేత పెరుమాళ్ల జీవా నందరెడ్డి ఆధ్వర్యంలో కాగడాల, కొవ్వొత్తులు ప్రదర్శన గుత్తి మండలం తురకపల్లి గ్రామంలో నిర్వహించారు. భారీగా హాజరై మహాశక్తి మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తమ మద్దతు తెలిపి సైకో సీఎం జగన్‌రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ నారా చంద్రబాబునాయుడుని వెంటనే విడు దల చేయాలని కోరుతూ గురువారం తురకపల్లి గ్రామ పురవీధుల్లో కొవ్వొ త్తులు, కాగడాల ప్రదర్శనలతో తిరిగారు.

పెరుమాళ్ల జీవానందరెడ్డి మాటా డుతూ.. కరోనా వైరస్ కన్నా డేంజర్‌గా ఉన్న సైకో వైరస్ సీఎం జగ న్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని, వైఎస్ఆర్‌సిపి ప్రభు త్వం వైఫల్యాలను ఎండగడుతున్న ప్రతిపక్షాలపై గొంతు నొక్కే ప్రయత్నం చేస్తు న్నారని అందులో భాగంగానే నారా చంద్రబాబునాయుడుని అరెస్టు చేశారని యువగళానికి వచ్చిన ప్రజా ఆదరణని చూసి ఓర్వలేక లోకేష్‌బాబుని కూడా అరెస్టు చేసే ప్రయత్నంలో ఉన్నారని నాలుగున్నర సంవత్సరాలుగా సైకో వైరస్ జగన్‌రెడ్డి ప్రతిపక్ష నేతలపై కేసులు పెట్టడంలోనే పరిపాలి స్తున్నారని వైసీపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. జగన్ తానా అంటే తన ఎమ్మె ల్యేలు తందానా అంటున్నారని ఇసుక మాఫజయా లిక్కర్ మాఫియా భూదం దాలు మహిళలపై అత్యాచారాలు ఈ నాలుగున న్నర సంవత్సరాలలో ఎక్కువ అ య్యాయన్నారు. గత మూడు రోజులుగా రిలే దీక్షలు అనంతపురం తపోవ నంలో తేదేపా కార్యాలయంలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్నామన్నారు. బా బు విడుదల అయ్యే వరకు రిలే దీక్షలు ఆపేదే లేదన్నారు. ఈ కార్యక్ర మం లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పిజెఆర్ ట్రస్టు సభ్యులు తది తరులు పాల్గొన్నారు.

## ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు

తాడిపత్రిఅర్బన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

పట్టణంలో మిలాద్-ఉన్-నబీ వేడుకలను గురువారం ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. మహమ్మద్‌ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని ముస్లింసోదరులు పట్టణంలో జెండా ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణంలోని అశోక్‌పిల్లర్ వద్ద వున్న సిద్దిబాష దర్గాలో నిర్వహించిన ప్రార్థనల్లో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన ముస్లిం సోదర సోదరీమణులకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలియ చేశారు. మక్కా మసీదు నమూనాలతో శాంతి ర్యాలీ సిద్దిబాషదర్గా, సిబిరోడ్డు, పోలీసు స్టేషన్ సర్కిల్, మెయిన్‌బజార్ మీదుగా దర్గాకు చేరు కుంది. ఈ శాంతి ర్యాలీలో వైసిపి నాయకులు, ఫయాజ్‌బాష ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్‌బాష, పెద్దఎత్తున ముస్లిం సోదరులు పాల్గొ న్నారు. పక్కీరుల జల్సాల మధ్య అంగరంగవైభవంగా శాంతి ర్యాలీ నిర్వహించారు. హాజరైన వారికి మిలాద్ ఉన్ నబి యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనందో త్సాహాల మధ్య, యువకుల కేరింతల నడుమ శాంతి యుతంగా ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో పెద్దఎత్తున ముస్లింసోదరులు పాల్గొన్నారు.



దర్గాలో ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి



ర్యాలీలో పాల్గొన్న ఫయాజ్‌బాష

## సీఎం జగన్ కక్షపూరితంగానే చంద్రబాబును జైలుకు పంపారు

మడకశిర టౌన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగు తున్నదని బస్సు యాత్రలు తెలుగు దేశం పార్టీ అధినేత మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ప్రజలు తండోప తండాలుగా సబలకు వచ్చి ఆయనను ఆశీర్వదిస్తుంటే అది చూసి ఓర్వలేక సీఎం జగన్ చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిం చడం జరిగిందని మాజీ మంత్రి పరిటాల సునీత మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మండి పడ్డారు. సైకో పోవాలి.. సైకిల్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. గురువారం మడకశిర మండల పరిధిలోని కల్లుమర్రి గ్రామంలో బాబుకు సైతం మేము తోడు అంటూ పాదయాత్ర చేపట్టారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ మంత్రి పరిటాల సునీతకు అడుగడుగునా మహిళలు హారతులు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. అనంతరం కల్లు మరి సర్పంచు నాగరాజు ఆధ్వర్య ంలో కల్లు మర్రి గ్రామంలో వెలసిన శ్రీ వీర కేతమ్మ అమ్మవారి ఆలయం ఆవరణంలో యజ్ఞం నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్షేమంగా జైలు నుంచి తిరిగి రావాలని వారు యజ్ఞంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గుడి ముందు 101 టెంకాయలు పగల గొట్టి, మేము సైతం బాబు కోసం బల్లపై సంతకం చేశారు. మాజీ మంత్రి పరిటాల సునీత, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ గెలుపును ఎవరూ ఆపలేరన్నారు. ప్రజల్లో వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని, జగన్ ఓటమి ఖాయమైందని, వైసిపిని కూకటి వేళ్లతో పెకిలించాలన్నారు. నందమూరి, నారావారి కుటుంబాల జోలికి వస్తే ఎవరిని వదలం. కొడాలి నాని నీకు రోజులు దగ్గరపడ్డాయి. కాస్కో అంటూ పరిటాల సునీత హెచ్చరించారు. చంద్రబాబునాయుడు అరెస్టుతో నేడు మహిళలు కన్నీటి పర్యంతమవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, పట్టణ మండల కన్వీనర్లు మనోహర్, లక్ష్మినారాయణ, సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్, కల్లుమరి సర్పంచు నాగరాజు, మాజీ సర్పంచు చంద్రప్ప, జిల్లా నాయీబ్రాహ్మణ అధ్యక్షుడు రామాంజినేయులు, తెలుగు యువత నాయకులు తిమ్మరాజు, బేగార్లపల్లి రవి, కౌన్సిలర్లు, నాయకులు డాక్టర్ కృష్ణమూర్తి, నరసింహప్ప, రిటైర్డ్ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మల్లికార్జున సోము, చంద్ర, ఐటిడిపి కాంత్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



యజ్ఞంలో పాల్గొన్న పరిటాల సునీత, మాజీ ఎమ్మెల్సీ గుండుమల



మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి

## చారిత్రాత్మక పెన్నహోబిళం ఐరన్ బిడ్జీ తరలింపునకు సన్నాహాలు..!

### -సాధ్యాసాధ్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎంపీ తలారి రంగయ్య, జేసీ కేతన్‌గార్గ్

ఉరవకొండ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని పెన్నహోబిళ పుణ్యక్షేత్రం సమీపంలో ప్రధాన రహదారిపై బ్రిటీష్ పాలకుల హయాం 1934లో నిర్మించిన ఐరన్ బిడ్జీ (ఉక్కు బిడ్జీ)ను తరలించడానికి జిల్లా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టి ంది. బిడ్జీ తరలింపు సాధ్యాసాధ్యాలపై అవగాహనకు రావడానికిగాను గురు వారం మధ్యాన్నం అనంతపురం పార్లమెంటు సభ్యుడు తలారి రంగయ్య, జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ హెచ్‌ఎల్‌సీ, నేషనల్ హైవేస్ అధికా రులతో కలిసి బిడ్జీను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దాదాపు 83 సంవత్స రాలపాటు సేవలందించినా ఇప్పటికీ ఈ బిడ్జీ చెక్కు చెదరకపోవడం విశేషం. అనంత పురం-బళ్లారి రహదారిను జాతీయ రహదారి 42గా గుర్తించిన తరువాత ఈ రోడ్డు గుండా వాహన రాకపోకలు పెరుగడం, బిడ్జీ వెడల్పు తక్కువ కావడంతో ఇబ్బందులు తలెత్తుతూ వచ్చాయి. ఈ క్రమంలోనే దాదాపు 6 సంవత్సరాల క్రితం దాదాపు 20 కోట్ల రూపాయల వ్యయంతో నూతన బిడ్జీను ఏర్పాటు చేయగా నాటి నుంచి కొత్త బిడ్జీ గుండానే రాకపోకలు కొనసాగు తున్నాయి. అయితే చెక్కుచెదరని వృధాగా ఉన్న ఐరన్ బిడ్జీను ఇక్కడి నుండి రాయదుర్గం నియోజకవర్గంలోని హెచ్‌ఎల్‌సీపై (తుంగ భద్ర హైలెవెల్ కెనాల్) కూలిపోయిన వివిధ బిడ్జీల స్థానంలో ఏర్పాటు చేయడానికి అవకాశం ఉందో లేదో తెలుసుకోవడానికిగాను ఎంపీ, జేసీ క్షేత్రస్థాయిలో బిడ్జీను పరిశీలించి అధికారులతో చర్చించారు. వారి వెంట హెచ్‌ఎల్‌సీ ఎస్‌ఈ రాజశేఖర్, నేషనల్ హైవే ఎస్‌ఈ, ఈఈ మధుసూదన్, ఉరవకొండ తహశీ ల్దార్ హరిప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ మునీంద్ర, ఈఓఆర్డీ చంద్రమౌళీ, వీఆర్‌ఓలు, పంచాయతీ కార్యదర్శులు ఉండగా అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ వి.హరినాధ్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.



బిడ్జీను పరిశీలిస్తున్న ఎంపీ తలారి రంగయ్య



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, ఎంపీ తలారి రంగయ్య

## సిఎం జగన్ బిసిల పక్షపాతి - వైసిపి సమన్వయకర్త దీపికావేణు

హిందూపురం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

వైసిపి అధికారం చేపట్టాక మునుపెన్నడూ లేని విధంగా బిసిలకు సముచిత స్థానం కల్పిస్తున్న సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బిసిల పక్షపాతిగా మారారని హిందూపురం వైసిపి నియోజవర్గం సమన్వయకర్త దీపికావేణు అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిసి కుల గణనపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించడం శుభపరిణామమని బిసిలు ఆర్థిక సామాజిక రాజకీయ అభివృద్ధి కోసం సరైన కుల గణన చేయాలని ఎన్నో సంవత్స రాలుగా ఎదురుచూస్తున్న బిసి సామాజిక వర్గాలకు అసెంబ్లీలో సమావేశాల సాక్షిగా సిఎం జగన్ బిసిల ఆశలకు ఊపిరి పోశారన్నారు. రాష్ట్రంలో బిసి కుల గణన ప్రభుత్వమే చేపట్టాలని నిర్ణయించడం సంతోషకరమని, ఇప్పటికే బిసి కలాల కు వైసిపి ప్రభుత్వం ప్రవేశపె ట్టిన అనేక సంక్షేమ పథకాలు ఎంతో మేలు చేస్తున్నా యన్నారు. వైకాపా ప్రభుత్వంతో బిసిలు ఎంతో సంతృప్తికరంగా వున్నారని ఒక బిసి మహిళగా సంతోషం వ్యక్తం చేస్తు న్నాన న్నా రు. బిసి కులగణన పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిం చిన ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రె డ్డికి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డికి, బిసి సంక్షేమశాఖా మంత్రి చెల్లు బోయిన వేణుగోపాలకృష్ణలకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




వైసిపి సమన్వయకర్త దీపికావేణు

## గుఱ్ఱం జాషువా సేవలు ఎనలేనివి - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

పుట్టపర్తిరూరల్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

ప్రముఖ రచయిత, కవి, సాహితీ కారుదు నవయుగ చక్రవర్తిగా పేరొందిన గుఱ్ఱం జాషువ సేవలు ఎనలేనివని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు కొనియాడారు. గురువారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు గుఱ్ఱం జాషువ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, సంయుక్త కలెక్టర్ కార్తీక్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 1895, సెప్టెంబర్ 28వ తేదిన గుంటూరు,ప్రస్తుతం పల్నాడు జిల్లా వీడనుకొండ మండలం చాత్రగడ్డపాడులో గుఱ్ఱం వీరయ్య, లింగమ్మ దంపతులకు జన్మించారని, చిన్నతనం నుండి సృజనాత్మక శక్తితో బొమ్మలు గాయడం, పాటలు పాడడం చేసేవారని, ఆయన 36 గ్రంథాలు, మరెన్నో కవితా ఖండికలను రాశాడన్నారు. రుక్మిణి కల్యాణం, కోకిల, ధ్రువ విజయం,, గబ్బిలం, ఫిర్‌దౌసి, ఖండకావ్యాలు, తదితర అనేక రచనలు చేశారని, కవితా విశారద, కవికోకిల, నవయుగ చక్రవర్తి, విశ్వకవి సామ్రా ట్‌గా బిరుదులు పొంది ప్రసిద్ధులయ్యారాన్నరు. రెండవ ప్రపంచ యుద కాలంలో యుద్ధ ప్రచారకుడిగా పని చేశారని, తెలుగు రాష్ట్రంలో జన్మించిన అతిగొప్ప వ్యక్తుల్లో జాషువ ఒకరని, కడు పేద కుటుంబం నుండి అంతర్జాతీయ స్థాయికి గుర్తింపు పొందిన మహనీ యుల్లో జాషువ ఒకరన్నారు. ఆయనను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. డిఆర్‌ఓ కొండయ్య మాట్లాడుతూ, కవికోకిల బిరుదాంకితుడైన జాషువ ఉపాధ్యాయునిగా, ఆచార్య నిగా, శాసన మండలి సభ్యునిగా పని చేయడంతో పాటు సాహిత్యకా రునిగా సామాజిక అసమానతలు, మూఢాచారాలు, దేశభక్తి వంటి అంశాలను ఇతివృ త్తంగా అనేక ప్రసిద్ధ రచనలు రచించడం ద్వారా తెలుగు సాహిత్య రంగానికి విశేష సేవలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగ ప్రసాద్, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, పశుసంవర్ధక శాఖ జెడిఎ శుభదాస్, ఐసిడిఎస్‌పిడి లలితకుమారి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



గుర్రం జాషువ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

## అధికారి రహస్య ఆర్థిక మంతనాలు

కంబదూరు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

పలువురికి ఆదర్శప్రాయంగా నిలవాల్సిన ఓ ప్రభుత్వ ఉద్యోగి గోప్యంగా ఆర్థిక చర్చలు జరుపుతున్న ఫోటో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కంబదూరు మండలంలోని ప్రధాన ప్రభుత్వ శాఖలో విధులు నిర్వహించే ఆ ప్రభుత్వ అధికారి వివిధ పనుల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలతో రహస్య ఆర్థిక మంతనాలు జరపడం ఇప్పుడు తీవ్ర చర్చనీ యాంశంగా మారింది. ఆయన విధులకు సరైన సమయంలో హాజరు కాకుం డా ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా ఆర్థిక చర్చలకు ప్రాధాన్యత ఇవ్వడం గమనార్హం. కార్యాలయాలకు పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు తగిన సమయంలో ఆ అధికారి అందుబాటులో లేకపోవడంతో రెచ్చిపోతున్న ఆ అధికారి అక్రమ సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్నారు. ప్రజా సమస్యలు ఏమాత్రం పట్టించు కోకుండా అక్రమార్కుల బాటలో నడుస్తూ లక్షల రూపాయల ముడుపులను తమ ఖాతాలో వేసు కుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలాంటి అవినీతి అధికారులపై ఏసీబీ అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



కార్యాలయం బయట చర్చలు జరుపుతున్న అధికారి

## మర్తాడు హైస్కూల్ హెచ్‌ఎంకు షోకాజ్ నోటీసు జారీ

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

గార్లదిన్నె మండలం మర్తాడు హైస్కూల్లోని ఓ 9వ తరగతి విద్యార్థినికి బాల్య వివాహం జరిగిన ఘటనలో ఆ స్కూల్ హెచ్‌ఎం నాగరాజుకు షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు డీఈవో వి.నాగరాజు గురువారం వార్తకు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన బాల్య వివాహం ఘటనను ఉన్నతాధికారులకు రాతపూర్వకంగా తెలియజేయకుండా నిర్లక్ష్యం చేశారనే విషయం డీవైఈవో, ఎంఈవో-2 ఇచ్చిన విచారణ రిపోర్టులో బయట పడిందన్నారు. ఆ రిపోర్టు ఆధారంగా హెచ్‌ఎంకు షోకాజ్ నోటీసు జారీ చేశామని, ఆయన ఇచ్చే వివరణను బట్టి తదుపరి చర్యలు తీసుకుంటామని డీఈవో తెలిపారు.

# పూరి జగన్నాథ్‌కు 'డబుల్ ఇస్మార్ట్' బర్త్‌డే విషెస్


సెన్సేషనల్ డైరెక్టర్ పూరీజగన్నాథ్ రేసీ స్క్రీన్‌ప్లేతోమాస్, యాక్షన్ ఎంటర్‌టైనర్‌లను రూపొందించటంలో దిట్ట... ఉస్తాద్ రామ్ పోతినేనితో ఆయన తెరకెక్కిస్తున్న చిత్రం 'డబుల్ ఇస్మార్ట్'..మాస్, యాక్షన్‌నుఇష్టపడే ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి ఇస్తుంద.. ఈ హై బడ్జెట్ ఎంటర్‌టైనర్‌షూటింగ్ శరవేగంగాజరుగుతోంది.. పూరి జగన్నాథ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు



చెబుతూ,డబుల్ ఇస్మార్ట్ టీం పవర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదలచేసింది.. పోస్టర్‌లోదర్శకుడు, హీరో రామ్ , విలన్ సంజయ్‌దత్‌తో కలిసి చేతిలోడబుల్ బ్యారెల్ గన్‌లు పట్టుకుని కన్పించారు.. ఇందులో రామ్, సంజయ్‌దత్ ట్రెండీ దుస్తుల్లో కన్పించారు. పూరి జగన్నాథ్ తన నటులను అత్యంత స్టైలిష్ అవతార్‌లో ప్రజెంట్ చేస్తారు.. రామ్, సంజయ్‌దత్ ఇద్దరూ ఇక్కడ స్టైలిష్ బెస్ట్ గెటప్‌ల్లో కన్పిస్తున్నారు.. రామ్, పూరిల కాంబినేషన్‌లోబ్లాక్‌బస్టర్ ఇస్మార్ట్ శంకర్‌కు ఇది సీక్వెల్‌గా రాబోతోంది..పూరి కనెక్ట్స్ బ్యానర్‌పైపూరి జగన్నాథ్, చార్మి కౌర్ నిర్మిస్తున్నారు.యాక్షన్ ఎంటర్‌టైనర్ కోసం హాలీవుడ్ సినిమాటోగ్రాఫర్ జియాని జియానెల్లి పనిచేస్తున్నారు. వచ్చేఏడాది మార్చి 8న మహాశివరాత్రికి తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# 'పాపం పసివాడు'కు బిగ్‌బి అండ

యంగ్అండ్ టాలెంటెడ్ సింగర్ శ్రీరామ చంద్ర నటించిన 'ఆహా' ఒరిజినల్ వెబ్‌సిరీస్ 'పాపం పసివాడు' సెప్టెంబర్ 29న స్ట్రీమింగ్ అవుతోంది.. .సూపర్‌స్టార్ అమితాబ్ బచ్చన్ ఈసిరీస్ మీద ప్రేక్షకుల చూపు పడేలా చేశారు. ఒక్క పోస్టుతో సోషల్‌మీడియాలోసంచలనం సృష్టిం చారు.. ఈ సిరీస్ టీజర్‌ను అమితాబ్ బచచన్ ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ ఖాతాల్లో షేర్ చేశారు. దీంతో పాపం పసివాడుపై అంచనాలు మరింత పెరిగాయి.. ఆహా ఓటిటిలో ఈనెల 29న ప్రీమియర్ కానుంది.. ది వీకెండ్ షో నిర్మించిన ఈ సిరీస్‌లో 5 ఎపిసోడ్స్ ఉన్నాయి. క్రాంతి అనే 25ఏళ్ల యువకుడు ఎదుర్కొనే హృదయ విదారక సంక్లిష్టతలు, ప్రేమచుట్టూ కథ సాగుతుంది.. అతని జీవితం అల్లకల్లోలంగా , అస్తవ్యస్తంగా మారినపూఉడు, వీక్షకులు ఊహించని మలుపులతో కథ సాగుతూ, వినోదం పంచుతుంద.. అతని జీవితంలో ముగ్గురు అమ్మాయిలు ఎవరు? అనేది ఆసక్తికరం.. పాపం పసివాడులో రాశీసింగ్, శ్రీవిద్య మహర్షి తదితరులు నటించారు.









# రణబీర్ కపూర్ 'యానిమల్' టీజర్

రణబీర్ కపూర్, సందీప్‌రెడ్డి వంగా క్రేజీ యాక్షనర్ 'యానిమల్'. టీజర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి.. ప్రీటీజర్‌తో ఆశ్చర్యపరిచిన మేకర్స్ గురువారం రణబీర్ కపూర్‌పుట్టిన రోజు ప్రత్యేక సందర్భంలో ఈసినిమా టీజర్‌నువిడుదల చేశారు.. పవర్‌ఫుల్ డైలాగులు, అద్భుతమైన విజువల్స్, బ్రిలియంట్ సోకర్,... వండర్‌ఫుల్ పెర్ఫామెన్స్‌లతో అలరించింది. టీజర్ సినిమా కథకి ఒక గ్లింప్స్‌గా ఉంది.. ఇది తండ్రీ కొడుకులపాత్రల్లో కన్పించిన అనిల్ కపూర్, రణబీర్‌కపూర్‌ల కథ.. వారిమధ్య చాలా సంక్లిష్టమైన సంబంధం ఉన్నట్టు అన్పిస్తోంది.. తండ్రి తనపై చేయి చేసుకున్న ప్పటికీ హీరో తన తండ్రిని ప్రపంచంలోని ఉత్తమ తండ్రి అని నమ్ముతాడు.. హీరో గ్యాంగ్‌స్టర్‌గా ఎదిగి వెరీ సైలెంట్‌గా మారతాడు.. బాబీ డియోల్ క్లిప్ చివరిలో విలన్‌గా పరిచయమయ్యారు.. పిల్లల గురించి రణబీర్, రష్మిక మందన్నల చర్చతో టీజర్ స్టార్ట్ అవుతుంది.. ఆమె అతనిని ఏదైనా అడగవచ్చు.. అతను నిజాయితీగా ఉంటాడు. కానీ తనతండ్రి గురించి ఎపుడూ మాట్లాడొద్దని చెబుతాడు.. వీరి సంభాషణ జరుగుతున్నపుడు చూపించిన రక్తపాతం, కారు ఛేజింగ్‌లు, ఇంటెన్స్ ఎలిమెంట్స్ చాలా ఎక్స్‌యిటింగ్‌గా ఉన్నాయి. యానిమల్‌ను భూషణ్‌కుమార్, క్రిషన్ కుమార్ టి.సిరీస్, ప్రణయ్ రెడ్డి వంగా భద్రకాళి పిక్చర్స్ నిర్మించాయి.. ఈచిత్రం డిసెంబర్ 1న హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయళ భాషల్లో విడుదల కానుందఇ.



# 'తంతిరం' పాటకు అనూహ్య స్పందన

కొంత కాలంగా చిన్న సినిమా పెద్ద సినిమా అని లేకుండా కంటెంట్ ఉంటే చాలా కలకలం సృష్టిస్తున్నాయి.. ఈ క్రమంలోనే రూపొందిన చిత్రం 'తంతిరం'.. తాజాగా ఈచిత్రంనుంచి ట్రైలర్‌ను విడుదలచేశారు..దీనికి అద్భుతమైన స్పందన వస్తోంది.. ఈ తంతిరం హారర్ అంశాలతో కూడిన కుటుంబ కథాచిత్రంగా. భార్య, భర్త మధ్య ఒక ఆత్మ ప్రవేశిస్తే వారి దాంపత్య జీవితం ఎలా అనేది ఒక అందమైన ప్రేమకథతో తెరకెక్కించారు.. సైకలాజికల్ థ్రిల్లర్‌గా రూపొందించారు. ఈసినిమా



నుంచి తాజాగా రాసాను.. చూడు కన్నీటి పాట ఒకటి.. ను విడుదలచేశారు. మంచి లిరిక్స్‌తో ఈ పాట సాగుతుంది. హృదయం హత్తుకునేలా అజయ్‌అరసడ ఈపాటను కంపోజ్ చేశారు.. భాస్కరభట్ల సాహిత్యం అందించారు. హరిచరణ్ గాత్రం అందించారు. నవతరం నటీనటులతో ఎక్కడా కాంప్రమైజ్ అవ్వకుండా సినిమా బండి బ్యానర్‌పై ఈసినిమాను తెరకెక్కించారు. అక్టోబర్ 6న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుందని తెలిపారు.

# 'భగవంత్ కేసరి' షూటింగ్ కంప్లీట్

గాడ్ ఆఫ్ మాసస్ నందమూరి బాలకృష్ణ, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతున్న యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భగవంత్ కేసరి'.. దసరా కానుకగా విడుదల కానుంది.. కాగా సినిమా షూటింగ్ పూర్తయింది.. భగవంత్ కేసరి ప్రయాణం ఒక క్లిప్‌లో చూపించారు. పూజా కార్యక్రమం నుంచి .. నిర్మాణ పనులకు సంబంధించిన కీలక వివరాలను చూపిం చారు. ప్యాషనేట్ టీం 8 నెలలపాటు తీవ్రంగా శ్రమించారు.. 24 అద్భుతమైన ప్రదేశాల్లో , 12 మాసివ్ సెట్లలో షూటింగ్ జరిగింది.. బాలకృష్ణ కొన్ని పవర్‌ప్యాక్డ్ డైలాగులు చెబుతున్నట్టు కూడ వీడియోలో ఉంది.. అనిల్ రావిపూడి, బాలకృష్ణను మునుపెన్నడూ లేని క్యారెక్టర్‌లో ప్రజెంట్ చేస్తున్నారు.. గెటప్ కూడ పూర్తిగా కొత్తగా ఉంది. గణేష్ చతుర్థి వేడకల్లో సంచలనంగా మారి గణేష్ సాంగ్‌తో ఈసినిమా మ్యూజికల్ ప్రమోషన్స్‌నుస్టార్ట్ చేశారు.. ఆ పాటలో బాలయ్య , శ్రీలీల కలిసి డ్యాన్స్ చేయటం కనులపండువగా ఉంది. సాహు గారపాటి, హరీష్‌పెద్ది ఈచిత్రాన్ని నిర్మిస్తు న్నారు.. ఇందులో బాలయ్య సరసన కాజల్ అగర్వాల్ నటిస్తోంది.. జాతీయ అవార్డు గ్రహీత అర్జున్ రాంపాల్ ఈచిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. 'భగవంత్ కేసరి' అక్టోబర్ 19న థియేటర్ల లో సందడి చేయనుంది.



యంగ్ టాలెంటెడ్ విరాట్ కర్ణ హీరోగా సెన్సిబుల్ డైరెక్టర్ శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో రూపొందిన న్యూఏజ్ థ్రిల్లర్'పెదకాపు-1'.ద్వారకా క్రియేషన్స్ పతాకంపై మిర్యాల రవీందర్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. ఈచిత్రం ఈనెల29న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈనేపథ్యంలో దర్శకుడు శ్రీకాంత్ అడ్డాలతో ఇంటర్వ్యూ విశేషాలు..

## ఛాలెంజ్‌గా చేసిన మూవీ



**పెదకాపు-1 లాంటి రా రస్టిక్ సినిమా చేయటానికి కారణం నారప్ప ప్రభావం అనుకోవచ్చా?**

పెదకాపు ఎపుడో చేసుకున్న కథే.. పెద్ద హీరోలతో కొన్ని,.. కొత్తవాళ్లతో కొన్ని కథలు చేసుకోవటం నాకు మొదటి నుంచి అలవాటు.. ముకుందలో కూడ కొంచెం ఈ షేడ్ ఉంటుంది.. అయితే ఇంతకుముందే నారప్ప చేయటం వలన కొంచెం ఆ ప్రభావం అన్పించి ఉంటుంది.

**ఈ సినిమాకు స్ఫూర్తి ఏంటి?**

1982లో రామారావుగారు పార్టీ పెట్టినపుడు మా నాన్నగారు ఊర్లో చాలా క్రియాశీలకంగా ఉండేవారు.. ఒక కొత్తపార్టీ వస్తుందంటే జీవితాల్లో ఏదో కొత్త మార్పు వస్తుందనే ఆశ అందరిలో ఉంటుంది.. .దాదాపు 294 మందిని కొత్తవారిని ఎంపిక చేశారు.. అపుడు వచ్చిన రాజకీయ సమీకరణల నేపథ్యంలో కొన్ని సంఘటనల ఆధారంగా ఫిక్షన్ జోడించి చేసిన కథ ఇది.. ఒక విధంగా చెప్పాలంటే దీనికి సూర్ఫి మా నాన్నగారే.

**ఈచిత్రానికి హీరోగా ముందు ఎవరినైనా అనుకున్నారా?**

కొత్తవాళ్ల కోసం కొన్ని కథలు రాసుకుంటాను.. అలా రాసుకున్న కథే ఇది.. మల్టీస్టారర్‌గా అన్నయ్ చేద్దామని సన్నాహాలు చేస్తున్నారు.. దానికి ఇంకా సమయం పడుతుంది.. ఇంతలో నిర్మాత మిర్యాల రవీందర్‌రెడ్డిగారు పెదకాపు కథ చేద్దామని అన్నారు.. సమయం కూడ కుదురుతుంది కాబట్టే ఈ సినిమా చేయటం జరిగింది... .కొత్తవాళ్లకు సరిపోయే కథ ఇది.. ఈ కథ అనుకున్నపుడే రెండు పార్టులు చేయాలని అనుకున్నాం.. పెదకాపు యూనిక్ స్టోరీ.. ఇందులో వెయిలెన్స్ కాస్త ఎక్కువగానే ఉంటుంది.

**ఇంత మంది కొత్తవాళ్లతో చేయటం సవాల్‌గా అన్పించిందా?**

కొత్తబంగారు లోకం.ముకుందా ఇలా కొత్తవాళ్లతో సినిమా అనుభవం ఉంది.. కొత్తవాళ్లతో చేయటం ఫ్రెష్‌గా బావుంటుంద.. ఒక సవాల్‌గా చేయొచ్చు.

**ఇందులో నటుడిగా కూడ చేశారు.. ఆ పాత్ర చేయటానికి కారణం? అదే పాత్ర ఎందుకు చేయాలని అన్పించింది?**

నిజానికి ఈ పాత్ర కోసం ఒక కేరళ నటుడిని అనుకున్నాం.. అయితే ఆయన ఏవో కారణాల వల్ల రాలేదు.. మరో రోజు వెయిట్ చేశాం.. ఆయనకు కుదరలేదు.. ఇలా ఎదురుచూస్తే ప్రొడక్షన్ ఖర్చు, అప్పటికే నాగబాబుగారు, రావు రమేష్‌గారు చాలా మంది ఆర్టిస్టులతోన కాంబినేషన్ ఉంది.. అందరి డేట్స్ ఇబ్బందిలో పడతాయి. ఇక ఆ పాత్ర నేను చేసేయాలని అనుకున్నాను.. .ఒకసారి అనుకున్న తర్వాత మళ్లీ ఆలోచించలేదు.. ఆ పాత్ర చేయటం చాలా నచ్చింది.. ప్రిమియర్ చూస్తున్నపుడు చాలా ఎంజాయ్ చేశాను.. అలాగే అందులో తనికెళ్ల భరణిగారి పాత్రతో పాటు అన్ని ప్రధాన పాత్రలకు నా వాయిస్‌తో ఇంట్రో వీడియోలు చేసి విడుదల చేశాం.. వాటికి కూడ స్పందన వచ్చిం ది.. ఇందులో రావు రమేష్, అనసూయ గార్ల పాత్రలు కూడచాలా బలంగా ఉంటాయి.

**సామాన్యుడి ప్రతినిధిగా విరాట్ కర్ణ ఎలా నటించారు?**

విరాట్‌కు ఇది తొలి సినిమా.. మొదటి సినిమాకి కొన్ని కష్టాలు ఉంటాయి.. అయితే తనతో నటింపజేసే బాధ్యత నాది. తనకి ఎలా కావాలో అలా చెప్పించి మంచి నటన రాబట్టుకున్నాను.. తను కూడా చాలా కష్టపడ్డాడు.

**నిర్మాత రవీందర్‌రెడ్డి సపోర్ట్ ఎలా ఉంది?**

కొత్తవాళ్లతో ఇంత భారీ బడ్జెట్ రెండు పార్టులుగా సినిమా చేయటం దర్శకుడిగా నాకు ఒక ఛాలెంజ్.. ఇంత ఖర్చుచేస్తున్నారు.. కాబట్టి తను ఇంకా బాగా చేయాలనేది విరాట్‌కు ఒక ఛాలెంజ్.. ఇన్ని సవాళ్ల మధ్య సినిమా అంత సజావుగా హ్యాపీగా సాగిందంటే కారణం నిర్మాత రవీందర్‌రెడ్డిగారు. ఎక్కడా ఇబ్బంది లేకుండా చాలా చక్కగా చేశారు.. అలాగే ఈసినిమాకు పనిచేసిన కెమెరామెన్ చోటా.కె.నాయుడుగారు మిగతా టెక్నీషియన్లు , నటీనటులు చాలా సహకరించారు. కథ దానిపని అది చేసుకుంటూ వెళ్లిపోతుందని అన్నారు. అలా ఈ కథే కావాల్సిన అందరినీ సెలెక్ట్ చేసుకుంది.

**తదుపరి చిత్రాలు?**

గీతాఆర్ట్స్‌లో ఒక సినిమా ఉంటుంది.

# 'అలా నిన్నుచేరి..' నుంచి సాంగ్

యంగ్ హీరో దినేష్ తేజ్, అందాల తార హెబ్బాపటేల్ జంటగా నటించిన చినరతం 'అలా నిన్నుచేరి..'. ఈసినిమాతో ఆడియెన్స్‌కు కొత్త అనుభూతిని ఇవ్వాలని మేకర్స్ ప్రయత్నిస్తున్నారు. విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో తెరకెక్కుతున్న ఈ మూవీతో మారేష్ శివన్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈచిత్రానికి కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. సినిమాను త్వరలోనే విడుదల చేయబోతున్న క్రమంలో ప్రమోషన్స్‌ను యూనిట్ పెంచింది.. ఇప్పటికే ఈసినిమా నంచి రిలీజ్ చేసిన పోస్టర్, గ్లింప్స్, హీరో బర్త్‌డే స్పెషల్ పోస్టర్లకు మంచి స్పందన వచ్చింది. ఆ మధ్యన రిలీజ్ చేసిన అలా నిన్నుచేరి.. టైటి



ల్ సాంగ్ యూట్యూబ్‌లో బాగా ట్రెండ్ అయ్యింది. తాజాగా ఈమూవీ నుంచి మాస్ బీట్‌ను తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ విడుదలచేశారు. అనంతరం ఆయన మాట్లాడారు.. యంగ్ టీం అంతా కలిసి ఈ సినిమాను నిర్మించారని తెలిపారు.. యంగ్ టాలెంట్‌ను ప్రేక్షకులు ఎపుడూ ఎంకరేజ్ చేస్తుంటారని తెలిపారు.. కొత్త సినిమాలను ఆడియెన్స్ ఆదరిస్తుంటారని చెప్పారు. ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలని అన్నారు. సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో నిర్మాత, దర్శకుడు మాట్లాడుతూ, అతిత్వరలో ఈచిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావటానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.